
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక


ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ఒక్కో నెల.. ఒక్కో థీమ్



- 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు
- ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర
- ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్
- ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. - మిగతా3లో

# కళ్యాణ కట్టలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 18**

తిరుమల శ్రీవారికి భక్తులు తలనీలాలు సమర్పించే కళ్యాణ కట్ట, నందకం మినీ కళ్యాణ కట్టల్లో శుక్రవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ భక్తుల తలనీలాల సమర్పణను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలువురు భక్తులతో మాట్లాడుతూ టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు - మిగతా2లో

# ఘనంగా సమాచార శాఖ మంత్రి పార్థసారథి జన్మదిన వేడుకలు



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 18):**

రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి 60వ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం గన్నవరం విమానాశ్రయం వద్ద ఘనంగా నిర్వహించారు. మంత్రి అభిమానులు, మిత్రులు, అనుచరుల మధ్య మంత్రి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

- భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు
- స్వాగతించిన పవన్ కల్యాణ్
- భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి
- మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేదని వివరణ

# దేశంలో ఎమర్జెన్సీ ముందు పరిస్థితులు !



- వక్ఫ్ సవరణ బిల్లుపై చంద్రబాబు తీరు మారాలి
- రాజధాని నిర్మాణం పారదర్శకంగా జరగాలి
- ప్రచారం కోసమే రాజధానికి మళ్లీ ప్రధాని మోదీ
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అంకుశం ప్రతినిధి అమరావతి ఏప్రిల్ 18**

దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని, సాక్ష్యాత్తూ రాజ్యాంగ పదవిలో ఉన్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్...న్యాయవ్యవస్థపైనే వ్యాఖ్యల దాడి చేయడం దురదృష్టకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. దేశంలో నాడు ఎమర్జెన్సీ రాకముందున్న ప్రమాదకరమైన, విపత్కర పరిస్థితులు నడుస్తున్నాయని, వాటిని అంతం చేయాల్సిన అవసరముందని, లేకుంటే మరింత తీవ్ర రూపందాల్చే ప్రమాదముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ దాసరిభవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ - మిగతా2లో

# ఆస్తి ఇవ్వకుండా మోసం చేశారు.. న్యాయం చేయండి

- వినతులు స్వీకరించిన హోం మంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాద్
- టీడీపీ కార్యాలయానికి వినతులతో పోటెత్తిన అర్జీదారులు
- అర్జీలు స్వీకరించిన నేతలు విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా
- అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళ్తున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లకు అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్జీలు స్వీకరించిన నేతలు - మిగతా3లో

# దేశంలో ఎమర్జెన్సీ ముందు పరిస్థితులు !

-మొదటిపేజీ తరువాయి

సభ్యులు అక్కినేని వనజతో కలిసి శుక్రవారం రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రాలకు ఉన్న గవర్నర్లలో అందరూ ఆరెస్సెస్ వాళ్లేనని, దీంతో ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలు అమలు చేసిన బిల్లులను అమలు చేయకుండా, ఏళ్ల తరబడి తొక్కిపట్టి..ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దానిపై సుప్రీంకోర్టు ఇటీవల తన తీర్పులో తప్పుపట్టిందని, అలాంటి బిల్లులను తొక్కిపెట్టే అధికారం గవర్నర్లకు లేదని తేల్చిచెప్పిందన్నారు. ఈ తీర్పును దేశంలోని ప్రజ్వామ్య వాదులంతా స్వాగతించగా..దానిపై మింగుడుపడని భారత ఉపరాష్ట్రపతి..ఏకంగా న్యాయవ్యవస్థపైనే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లులోనూ అదే ధోరణితో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందని తెలిపారు. దానిపై సుప్రీంకోర్టు...వక్ఫ్‌బోర్డులో అన్యమతస్తులకు స్థానం కల్పిస్తే..దేవాలయ కమిటీల్లోను పెడతారా? అని ప్రశ్నించిందన్నారు. ఈ సవరణ బిల్లును సవాల్ చేస్తూ, సుప్రీం కోర్టును లౌకికవాదులు, ప్రజాస్వామిక వాదులు ఆశ్రయించగా, దానిపైనా ఉప రాష్ట్రపతి అవమానించేలా వ్యాఖ్యానించడం సిగ్గుచేటని, ఇది సుప్రీంకోర్టుపై దాడి చేయడమేనని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా శాసన వ్యవస్థకు, ఎగ్జిక్యూటివ్, న్యాయవ్యవస్థకు ఎవరికి ఉండే..అధికారాలు వారికి ఉంటాయని రామకృష్ణ వివరించారు. వచ్చిన బిల్లులు రాజ్యాంగ బద్ధంగా కొనసాగాయా?, లేదా? అనే దానిపై తీర్పు చెప్పే బాధ్యత..అంతిమంగా న్యాయవ్యవస్థదేనని స్పష్టంచేశారు. ఈ ప్రమాదకరమైన వక్ఫ్ బిల్లులు పాస్ చేయడం శోచనీయమని, ఎన్డీఏ కూటమిలో ఉన్న సీఎంలు చంద్రబాబు, నితీశ్‌కుమార్ సెక్యులర్ వ్యక్తులుగా ఉండి..వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చి..దేశ వ్యాప్తంగా చిచ్చుపెట్టేలా మారారని, వాస్తవంగా వాళ్లు తలచుకుంటే ఆపేవాళ్లని చెప్పారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో టీడీపీ పాత్ర ఉందని స్పష్టం చేశారు. రాజ్యాంగ ప్రతిష్టకు దేశంలో భంగం కలుగుతున్న ఈ తరుణంలోన్కెనా కనీసం ఇప్పటికైనా చంద్రబాబు ముందుకు వచ్చి..ఈ ప్రతిష్టంభన నుంచి బయటపడడానికి చొరవ చూపాలని కోరారు. దేశంలో ఎక్కడికక్కడ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రోడ్డెక్కి ఆందోళన బాట పట్టారని వివరించారు.

దేశ వ్యాప్తంగా సుప్రీంకోర్టుపై ఉప రాష్ట్రపతి వ్యాఖ్యల దాడిపైన, వక్ఫ్ సవరణ బిల్లులపైన, రాష్ట్రాల అధికారాలపైన చర్చ జరుగుతుంటే..ఇవన్నీ పక్కన పెట్టి..రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కేంద్రంగా తిరుపతిలో పక్కా కామెడీతో రాజకీయాలు నడుస్తున్నాయని ఎద్దేవాచేశారు. ఎంతసేపూ తిరుపతిలో ఆవులు చనిపోవడం దగ్గర నుంచి నాడు లడ్డూలో కల్తీ సంఘటనలపైనే చర్చ జరుగుతోందన్నారు. ఆవులు వయస్సు మీరి, అనారోగ్య కారణాల వల్ల చనిపోవడం ఆనవాయితీ అని, దానిపై టీటీడీ పూర్వపు ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చర్చకు పట్టుపడితే..కూటమి పార్టీలు స్వీకరించి ఆయన సూచనలు తీసుకుంటే, లేదా అందరూ చర్చించి చర్యలు తీసుకుంటే సరిపోయేదాని రామకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆవుల మృతి సంఘటనపై తిరుపతిలో కూటమి పార్టీల నేతలు, వైసీపీ వాళ్లు పరస్పరం ఛాలెంజ్‌లు చేసుకోవడం, రాళ్లు విసురుకుంటూ పక్కా కామెడీగా వ్యవహరిస్తూ, ఆంధ్రప్రదేశ్ పరువును దిగజారుస్తున్నారని దుయ్యబట్టారు.

అమరావతి రాజధానికి అదనంగా మరో 43వేలకుపైగా ఎకరాల ప్రభుత్వ భూ సమీకరణ అంశంపై అడిగిన ఓ ప్రశ్నకు రామకృష్ణ సమాధానమిస్తూ...రాజధానికి తాము సంపూర్ణ మద్దతిస్తున్నామని, నాడు వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానులను పక్కాగా వ్యతిరేకించామని పునరుద్ఘాటించారు. రాజధాని విషయంలో సీఎం చంద్రబాబు పాదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. తొలుత రాజధానిపై బడ్జెట్ భారం ఉండదని, ఇది స్వయం సమృద్ధి ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారన్నారు. తర్వాత కేంద్రం నుంచి నిధులు వస్తాయని, ఆ తర్వాత మనం చేసే అప్పులకు కేంద్రమే షూరిటీ ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదంటూ కూటమి పార్టీలు ప్రచారం చేసుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుతం అమరావతి రాజధానికి హడ్కో, వరల్డ్ బ్యాంక్, ఏషియన్ డవలప్‌మెంట్ బ్యాంక్, జర్మనీ సంస్థయిన కేఎఫ్‌డబ్ల్యూ నుంచి తెచ్చిన రూ.31వేల కోట్ల అప్పులు చాలనట్లుగా మరో రూ.31వేల కోట్ల అప్పులకు ప్రతిపాదించారని, ఆ మొత్తం వెరసి రూ.62వేల కోట్లకు అప్పు చేరిపోయిందన్నారు. రాజధాని కోసం చేస్తున్న అప్పుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదా?, కేంద్ర ప్రభుత్వమేమైనా నిధులిచ్చిందా?, లేక ఈ అప్పులను కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందా? ప్రజలకు వివరణీయాలని సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు 62వేల కోట్లు అప్పలు తెస్తూ...అది చాలదన్నట్లుగా మరో 43వేల ఎకరాలకుపైగా భూసమీకరిస్తామంటూ ప్రతిపాదించడం చూస్తుంటే..మీరంతా ఒకే దగ్గర..రాజధానిలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్ తరహా ప్యాకేజీ ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చినప్పటికీ, దానిని కూటమి నేతలు అడగడం లేదని, సాక్ష్యాత్తూ సీఎం చంద్రబాబు సొంత జిల్లా అయిన చిత్తూరులో డెయిరీ ఉత్పత్తులు నిలిచిపోయాయని చెప్పారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేయకుండా..అంతా అమరావతిపైనే దృష్టి పెట్టడం తగదని, ఈ ప్రభుత్వం వైఖరితో..రాష్ట్రాభివృద్ధి అంటే..కేవలం అమరావతి, పోలవరమేనా? అని వెనుకబడి ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. కడప సీట్లు ఫ్యాక్టరీకి నాలుగుసార్లు భూమి పూజలు చేసినా..నాలుగు అడుగులు ముందుకెళ్లలేదని ఎద్దేవా చేశారు. అత్యధికంగా వలసలు ఉండే కర్నూలుజిల్లాలో కనీసం ఒక ప్రాజెక్టుకు డబ్బులు ఇవ్వకుండా, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రకటించడం తగదన్నారు. మే 2వ తేదీన ప్రధాని మోదీ అమరావతి రాజధానికి రావడంలో ఉపయోగమేమిటని ప్రశ్నించారు. నాడు ప్రధానితో శంకుస్థాపన చేయించి..ముంత మట్టి, చెబుందు నీళ్లు తెచ్చారని, ఈ సారైనా సిమెంటు ఏమైనా తెస్తారా? అని ప్రశ్నించారు. ఒకే కార్యక్రమానికి మళ్లీ..పదేళ్ల తర్వాత అదే ప్రధానితో శంకుస్థాపన చేయడం ప్రచారం కాదా? అని రామకృష్ణ నిలదీశారు.

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ



భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఢిల్లీలో నారా చంద్రబాబు నాయుడు సీఎంజన్మదిన వేడుకలు

## హాజరైన నారా లోకేష్ సానా సతీష్ బాబు





**అంకుశం ప్రతినిధి న్యూఢిల్లీ ఏప్రిల్ 18**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు న్యూఢిల్లీలో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ నారా భువనేశ్వరి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్రమంత్రి రామ్మూర్తి నాయుడు మాగంటి శ్రీనివాస్ రెడ్డిఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు పార్టీ ముఖ్యమైన నాయకుల సమక్షంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు జరిగాయి చంద్రబాబు నాయుడు కేక్ కట్ చేసి నాయకులకు అందజేశారు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల కోసం కుటుంబ సమేతంగా విదేశాలకు బయలుదేరిన విషయం తెలిసిందే విదేశాలకు బయలుదేరే ముందుగా ఢిల్లీలో చంద్రబాబు జన్మదిన వేడుకలు పార్టీ ముఖ్యులుఘనంగా నిర్వహించింది

# గోశాలలో ఏం జరుగుతోంది

**తిరుమల :** తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉందీ గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి అవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు.

## కళ్యాణ కట్టలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



-మొదటిపేజీ తరువాయి

టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలు బాగున్నాయని చైర్మన్ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం ఒక ప్రాంతంలోని కళ్యాణకట్టలో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు రద్దీ తక్కువగా ఉండే కళ్యాణకట్టకు భక్తులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చైర్మన్ సూచించారు. కళ్యాణకట్టను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సేవాభావంతో విధులు నిర్వహించాలని ఉద్యోగులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, నరేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం

-మొదటిపేజీ తరువాయి

లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని, బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇటువంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. "బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడుతున్నారని నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. ఇది ఆపాలి. దీర్ఘకాలిక పరిష్కారం ఏమిటంటే నిరంతర అవగాహన, ఇంకా.. బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడం. మొత్తం దేశానికే ఒక ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తాము." అని సదరు పోస్టులో లోకేష్ చెప్పారు.

## ఒక్కో నెల ఒక్కో థీమ్

-మొదటిపేజీ తరువాయి

ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఆస్తి ఇవ్వకుండా మోసం చేశారు..
## న్యాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ పార్టీకి చెందిన పి. రామిరెడ్డి అనే వ్యక్తి పచ్చికాపల్లంగ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా.. పక్కనే తన తల్లిగారి పేరుమీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చి రెడ్డిపాళెం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని ఖాజీనగర్ కాలనీ నందు గల ఝ%జూబజూ% ఉర్దు ప్రైమరీ స్కూల్ నందు 8వ తరగతి వరకు కలదని ఇందులో 9,10వ తరగతి విద్యార్థులు కూడా చదువుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని హిందూ స్మశానవాటికను, అలాగే చిన్నచెరువును కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వాటిని కబ్జా నుండి విడిపించాలని కోరాడు. గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పావులూరి లక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వం నుండి వెళ్తున్న దారిగుండా తమ భూమిలోకి వెళ్లకుండా నూతక్ల విష్ణువర్ధన్ రావు అడ్డుకుంటున్నాడని.. దాంతో గత నాలుగు సంవత్సరాలుగా తమ పొలం బీడుగా ఉంచుకోవాల్సి వస్తుందని.. దయ చేసి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. నెల్లూరుకు చెందిన సవేంద్ర బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాము మెగా(మెయిల్) కంపెనీ తరపున సబ్ కాంట్రాక్ట్ చేశామని.. దానికి సంబందించిన బిల్లు రూ. 19,3,7000 ఆరు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని దాంతో అప్పుల పాలై ఇంటి పోషణ కూడా కష్టంగా మారిందని.. దయ చేసి తనకు కంపెనీ నుండి డబ్బులు వచ్చేలా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన పేరుమీద ఉన్న పొలాన్ని పైడమ్మ అనే మహిళ పేరుపైకి మార్చారని.. దాన్ని ఆమె అమ్మి అక్రమ రిజిస్ట్రేష్ చేశారని.. దాన్ని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి. లక్ష్మీదేవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన భూమిని మరోకరు ఆక్రమించుకొని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు

**అమరావతి, :** ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌ను ఏపీ గెజిట్‌లో పబ్లిష్ చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం జీవో ఎంఎస్ నెంబర్ 7ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విడుదల చేశారు. గ్రూప్-1లో 12 కులాలకు 1 శాతం, గ్రూప్-2లో 18 కులాలకు 6.5 శాతం,గ్రూప్-3లో 29 కులాలకు 7.5 శాతం చొప్పున రిజర్వేషన్ అమలుకు గురువారం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది.దీంతో న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది.ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ఆయనకు మంద కృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడా రాజధానిగా అమరావతి







- ఎంపి కేశినేని శివనాథ్
- మూలపాడు క్రికెట్ స్టేడియంలో మీడియా ప్రతినిధులకు క్రికెట్ టోర్నమెంట్
- అమరావతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**అంకుశం ప్రతినిధి విజయవాడ ఏప్రిల్ 18:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్రప్రదేశ్ కావటంతో పాటు రాజధాని అమరావతి ప్రాంతం దేశానికే క్రీడా రాజధాని ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామంలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీలను శుక్రవారం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ , శాప్ చైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. వార్తా సేకరణలో నిరంతరం తలమునకలై వుండే పాత్రికేయులందరూ కలిసి ఆడుతున్న ఈ అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీల్లో పది క్రికెట్ టీమ్ లు తలపడనున్నాయి. కేశినేని ఫౌండేషన్ ,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, శాప్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ముందుగా ఎంపి కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు ఈ టోర్నమెంట్ లో తలపడనున్న పది జట్లుకు అభినందనలు తెలిపారు. అనంతరం బెజవాడ మీడియా–సెక్రటెరియట్ ఐఅండ్ పిఆర్ జట్లకు మధ్య జరిగే మ్యాచ్ కి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అలాగే సరదా కాసేపు ఎంపి కేశినేని శివనాథ్ క్రికెట్ ఆడారు. ఐపీఎల్ ప్రారంభమై 17సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో తన సొంత నిధులతో గవర్నమెంట్ పాఠశాలల్లోనే కాకుండా, గ్రామ, వార్డ్ స్థాయిల్లో కూడా క్రికెట్ జట్లు తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రణాళిక బద్ధంగా గ్రౌండ్స్ వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ,గ్రామాల్లో క్రికెట్ తోపాటు అన్ని క్రీడలు అభివృద్ధి చేయాలనేది మంత్రి నారా లోకేష్ కోరిక..అందుకు తగ్గట్లుగా రాబోయే క్రిస్మస్, సంక్రాంతి సెలవుల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనేషనల్ గేమ్స్ జరిగేందుకు రాష్ట్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆ మౌలిక సదుపాయాల ఏర్పాటు జరిగా ఎపికి ఐపీఎల్ టీమ్ కూడా ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. మూలపాడు ప్రాంతంలోనే స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నెలకొల్పేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారని వెల్లడించారు. మంత్రి లోకేష్ చొరవతో అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అభివృద్ధి కి ఐసీసీ ఛైర్మన్ జైషా హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టిడిపి మూలపాడు గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా, రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు అభివృద్ధికి సహకరించండి







- రాప్తాడు నియోజకవర్గ సమస్యలపై మంత్రులకు వినతి
- విద్యుత్, రెవెన్యూ, బీసీ సంక్షేమ శాఖలపై ఎమ్మెల్యే సునీత వినతులు
- మడకశిరలో మంత్రులు గొట్టిపాటి, అనగాని, సవితలను కలిసిన సునీత
- ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 18:** రాప్తాడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కృషి చేస్తున్నానని మంత్రులు రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందించాలని మీ శాఖలోని సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మంచి చేయాలని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత కోరారురాప్తాడు నియోజకవర్గంలో వివిధ అంశాలను సంబంధిత మంత్రులకు వివరిస్తూ పలు సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రహదారులు భవనముల శాఖ విశ్రాంతి భవనంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. నియోజకవర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. మండలాల్లోని పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వి కి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్–2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.34-1 నందు, ఒక ఎకరం భూమి విలువ 22 లక్షల ప్రకారం నిర్ణయించి.. 8మంది రైతుల నుండి 20ఎకరాలు భూ సేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు లేకపోవడం వంటి వాటిపై వినతి పత్రం అందజేశారు. రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడంతో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసిన విజ్ఞప్తుల మీద ముగ్గురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు....

## టి జి భరత్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 18:** అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ టి.జి.భరత్ గారిని ఈరోజు స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , జిల్లా ఎస్పీ పి.జగదీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధి జిల్లా శాంతి పద్ధతులు తదితరు అంశాలపై ఇరువురి అధికారులు ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ కు వివరించారు


## జిల్లా ఇంచార్జి మంత్రివర్యులుకి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.






**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 18:** జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా. అనంతపురంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ జిల్లా ఎస్పీ ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్ బండారు శ్రావణి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జయరామ్, అధికారులు తదితరులు. అనంతపురం జిల్లా అభివృద్ధిపై ప్రజాప్రతితులు జిల్లా కలెక్టర్ చర్చించారు వివిధ అంశాలపై ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్కు వివరించారు కలిసికట్టుగా అనంతపురం జిల్లానుఅభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు.

## శ్రీ దొర్లంభిక అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి మండలం దుప్పలపూడిలో శ్రీ దొర్లంభిక అమ్మ వారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సిరిసపల్లి నాగేశ్వరరావు, అనపర్తి మండల, దుప్పలపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుప్పలపూడి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ దోర్లంబికామాత తీర్థ మహోత్సవంలో పాల్గొన్న మాజీ సత్తి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దోర్లంబికా మాత తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దోర్లంబికా మాత తీర్థ మహోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. వారితో పాటు వల్లభ శెట్టి శ్రీను, వెలగల నాగిరెడ్డి, నందికొల్ల శ్రీను, ఆశీర్వాదం, సి హెచ్ శ్రీను, వల్లభ శెట్టి శ్రీను, వాడు రేపు చంద్రశేఖర్, జంపా రాజు, జంపా నాని, కొండ దేవయ్య, కొండ సువర్ణ, నాగరాజు, శేషారావు, వల్లభ శెట్టి చిన్నబ్బు, కర్రీ వీర రాఘవరెడ్డి, కోటా ఏసు, కోటా చిన్న, ఉండ్రాజపు వెంకట్రావు , ఉండ్రాజపుబాలరాజు , జంప సాయి, గురుమూరి దుర్గాప్రసాద్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, బాపిరాజు ఎంపీటీసీ, సత్తిబాబు, మెంతులు ముత్యాలరాజు, పేపకాయల దొరబాబు, ఉండమట్ల రాజు, సత్తి సతీష్ రెడ్డి, గుత్తుల సింహాద్రి, గుంటూరు అంబేద్కర్, నందికొల్ల సత్తిబాబు, మండేల్లి సత్తిబాబు, దొండపాటి మణికంత, వెడల వెంకటేష్, వెడల శ్రీను, చిన్న, పెనుముచ్చు సుబ్బారావు ,నందికొల్ల గాందితదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

- కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులుచే వైద్య పరీక్షలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** స్వర్ణాంధ్ర విజన్ -2047 సాధకులు, నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 20 న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం విఎస్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల( గైనిక్ ) సమస్యలకు నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, టు డి ఎకో, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఏప్రిల్ 20 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ దుర్గారాణి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ నూతన అధ్యక్షులుగా నియమితులైన కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ను మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి స్వీట్ బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్,వైఎస్ఆర్సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్,ఎర్రగుంట అయ్యప్ప,తాడి రామారావు తదితరులు ఉన్నారు.

## ధర్మవరం గడ్డ బీసీల అడ్డా!

- కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్





**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 18:** ధర్మవరం నియోజకవర్గం లో బీసీలు అత్యధికముగా వున్నారు. సోదరి జయశ్రీ శుక్రవారం నిర్వహించిన బిసి సదస్సు విజయవంతం కావడం పట్ల కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హర్షము వ్యక్తం చేశారు.శుక్రవారం పోలా ఫంక్షన్ హాలులో ఈ బిసి సదస్సు ధర్మవరం లో జరిపిన సందర్భంగా సోదరి జయశ్రీ కి అండగా ఉంటామని చెప్పారు. చదువు విలువ గురించి తెలియజేస్తూ చట్ట భద్రత కల్పిస్తామని బిసి ల ఉనికి చాటడానికి ఇలాంటి సదస్సు లు ఎంతో అవుసరం అని అన్నారు. బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.ధర్మవరం గడ్డ బీసీలకు అడ్డా అని పేర్కొన్నారు. తమ తమ హక్కులను బిసి లు కాపాడుకోవాలని కోరారు.

# సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా ఉమ్మడి అనంతపురం

- మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, రవికుమార్, సత్యకుమార్
- పార్టీ అంతర్గ సమస్యల పరిష్కారానికి కృషి :మంత్రి అనగాని
- చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత
- రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు :
- మంత్రి గొట్టిపాటి
మదకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ :
- మంత్రి సత్యకుమార్ యాదవ్





**అంకుశం ప్రతినిధి మదకశిర : ఏప్రిల్ 18:** ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. మదకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి మాట్లాడారు. ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు. టీటీడీలో వైసీపీ నాయకులు టిక్కెట్ల విక్రయాల అక్రమాలను కూడా బయటకు తీస్తామన్నారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశామని, గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ కితాబునిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికితీయనున్నట్లు ఇన్చార్జి మంత్రి అనగాని స్పష్టంచేశారు.

**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత**

రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు కర్నాటక బోర్డర్ లోఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎ చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈరోజు సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎంచంద్రబాబు నాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించారని, కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, లోకేశ్ తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి**

రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను దృష్టిలోపెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలను తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరుచేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు ఉదయం పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు.

**మదకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజల దృష్టిని మరల్చడానికే గోశాల అంశం**

తమ అవినీతి బాగోతాలు బయటకొస్తున్నాయని గ్రహించిన ప్రజల దృష్టిని మళ్లించడానికి సున్నితమైన టీటీడీ గోశాలను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు వివేకా హత్య కేసులో 3, 4 ఇంచుల గాయాలున్నా గుండెపోటుతో రాజకీయం చేశారన్నారు. కోడికత్తి ఘటన విషయంలోనూ ఇలాగే డ్రామాలు ఆడారన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్డీఏ కార్యాలయంలో గిన్నీస్ రికార్డ్ విజేతలకు ఘన సన్మానం

- ధర్మవరం కూచిపూడి కళాకారులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ గిన్నీస్ సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేశారు.
- భవిష్యత్‌లో ఇంకా గొప్ప అవకాశాలు కల్పిస్తానన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 18:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ గారు శుక్రవారం ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో 2023 లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యం లో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ సన్మానించారు.గురువు బాబు బాలాజీ నీ వారి కృషిని కొనియాడారు.12 మంది వారి సమక్షం లో కూచిపూడి ఝానుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు.నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు.మీ వల్ల ధర్మవరం నియోజక వర్గం కి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి,భవిష్యత్తు లో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదించారు.ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని ,మంత్రిగారికి ధన్యవాదములు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, గిర్రాజ్ నగేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడీమేడ్ టెక్స్టైల్ పరిశ్రమ ఏర్పాటు చేయండి





- జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో పలు అంశాలు ప్రస్తావన

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 18:** అనంతపురం జిల్లాలో రెడీమేడ్ టెక్స్టైల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి భరత్ నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం ఎంపీ, జిల్లా శాసనసభ్యులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మూడు పార్టీల వైపు నుంచి సమస్యలను, విజ్ఞప్తులను మంత్రి భరత్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్న నేపథ్యంలో నామినెటేడ్ పోస్టులు, ఇతర వాటి విషయంలో అర్బన్ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని మంత్రిని కోరారు. మరోవైపు జిల్లాలో రెడీమేడ్ టెక్స్టైల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతపురం నియోజకవర్గంలో ప్రతి ఏటా జనాభా పెరుగుతోందని అయితే అందుకణుగణంగా ఉపాధి అవకాశాలు రావడం లేదన్నారు. ఉపాధి మరియు ఆదాయ ఉత్పత్తికి సంబంధించి ఎలాంటి అవకాశాలు లేవన్నారు. దీని వలన చాలా మంది పేదరికంలో ఉన్నారన్నారు. అందుకే అనంతపురం జిల్లాలో రెడీమేడ్ టెక్స్టైల్ పరిశ్రమను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ టెక్స్ టైల్ పరిశ్రమ వస్తే వేలాది మందికి ప్రత్యక్ష ఉపాధి లభించడమే కాకుండా అనుబంధ యూనిట్లు ద్వారా ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. నైపుణ్యం ఆధారిత ఉపాధి ద్వారా ఈ ప్రాంతంలోని యువత, మహిళలను సాధికారపరచడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరగా ఇలాంటి పరిశ్రమ ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉపాధి మార్గం చూపించినవారమవుతామన్నారు. దీనిపై మంత్రి భరత్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉన్నత స్థాయిలో చర్చించి కొన్ని టెక్స్ టైల్ పరిశ్రమలతో సంప్రదింపులు చేస్తామని హామీ ఇచ్చారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకస్థాపన, గర్భిణీ స్త్రీలకు సీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** పెదపూడి మండలం గంద్రేడులో 7.25 లక్షల రూపాయలతో 3 గోశాలలు, పశువుల త్రాగునీరు నిల్వ ఉంచు తోట్టె నిర్మాణానికి శంకస్థాపన చేసి అనంతరం గంద్రేడులో పౌష్టికహార మాసోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి, సీమంతాలు నిర్వహించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆర్.నాగు, టిడిపి నాయకురాలు జిత్తుగ సూర్యకుమారి,పెదపూడి మండల, గంద్రేడు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ అధ్యక్షతన ఎస్టిమేట్స్ కమిటీ రివ్యూ మీటింగ్ కు హాజరైన సంబంధిత అధికారులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** తిరుపతి శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గురువారం రెండవ ఎస్టిమేట్స్ కమిటీ రివ్యూ మీటింగ్ జరిగింది. తొలుత ఇ.ఒ జె.శ్యామల రావు, ఐ.ఎ.ఎస్., ఎడిషినల్ ఇ.ఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఐ.ఆర్.ఎస్., జె.ఇ.ఒ వి.వీరబ్రహ్మం, ఐ.ఎ.ఎస్ లు కమిటీ చైర్మన్ వేగుళ్ళ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు, అధికారులతో కలసి వేగుళ్ళ పలు అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా చైర్మన్ వేగుళ్ళ కు అధికారులు బడ్జెట్ వివరాలు తెలియజేశారు. అనంతరం వేగుళ్ళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలలలోనే తిరుమలను మరింత అభివృద్ది చెయ్యటం జరిగిందన్నారు. గతంలో తిరుమల కొండపై ఎక్కడికి వెళ్ళిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి నామస్మరణ వినపడేదని కాని గత కొన్ని సంవత్సరాల నుండి స్వామి వారి నామ స్మరణ వినపడటం లేదని అన్నారు. గతంలో మాదిరిగా తిరుమల కొండంతా స్వామి వారి నామ స్మరణ వినపడే విధంగా పున:రుద్దరించాలన్నారు. అదే విధంగా భక్తులకు ఇచ్చే వసతి రూములలో శ్రీ వారి చిత్రపటం ఉండేదని, అయితే అవి కూడా ఇప్పుడు చాలా వసతి గృహాలలో కనిపించడం లేదని అన్నారు. ప్రతీ వసతి రూములో ఆ చిత్రపటాన్ని కూడా పున:రుద్దరించాలని టిటిడి అధికారులకు అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు సూచించారు.

## పేద కుటుంబానికి మంత్రి సుభాష్ఆర్థిక సహాయం



**కోనసీ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ :** రామచంద్రపురం నియోజవర్గం ఆదివారపుపేట గ్రామానికి చెంది అనారోగ్యంతో బాధపడుతున్న ములకల సోమేశ్వర పశు పతికు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన పశు పతి కాలికి తీవ్ర గాయాలు అవడంతో నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. ఆయన పరిస్థితిని స్థానిక కూటమి నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణం స్పందించిన మంత్రి ఆయనకు తక్షణ సాయంగా రూ.20 వేల రూపాయలు చెక్కు ను ఆర్థిక సహాయంగా అందించారు. మంచి వైద్యం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పేదల పట్ల మంత్రి సుభాష్ కనికరంతో ఆర్థిక సహాయం చేయడం పట్ల కూటమి నాయకులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్పెషల్ డ్రైవ్ తనిఖీ ల్లో పలువురిపై కేసులు నమోదు-సీఐ పి. దొరరాజు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** మండపేట మండలం జెడ్ మేడపాడు వంతెన వద్ద గురువారం రాత్రి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ తనిఖీ ల్లో పలువురిపై కేసులు నమోదు చేసినట్లు మండపేట రూరల్ సీఐ పి. దొరరాజు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఎస్.ఐ లతో కలిసి ఈ తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే యానం నుండి మద్యం తరలిస్తున్న ఓ కారు ను అదుపులోకి తీసుకుని వారి నుండి 10 బీరు బాటిళ్లు, మెన్షన్ హౌస్ రెండు ఫుల్ బాటిళ్లు, ఎంసీ ఒక బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఐ దొర రాజు మీడియాతో మాట్లాడుతూ యానం పొరుగు రాష్ట్రం కావడంతో అక్కడ నుండి ఒక్క బాటిల్ కూడా మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు అనుమతులు ఉండవన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి యానం మద్యం ను ఇక్కడి ప్రాంతాలకు తెచ్చుకునే ప్రయత్నం ఎవ్వరూ చేయకూడదన్నారు. చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఏపీ లో కొనుగోలు చేసిన మద్యం సైతం కేవలం మూడు బాటిళ్లు తీసుకువెళ్లేందుకే ఆయా రాష్ట్ర పరిధిలో అనుమతులు ఉంటాయని, అంతకు మించి మద్యం తరలించినా దానిపై సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు చట్టాలపట్ల అవగాహన పెంచుకుని నేరాలకు దూరంగా ఉండాలని సీఐ కోరారు.